# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906)
తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్
డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500027.

సర్క్యులర్ నెం. 6/2022 తేది.12-04-2022

కామ్రేడ్,

1) తేది. 01-04-2022 నుండి 1.2% ఐ.డి.ఎ. పెరిగింది. అంటే మొత్తం 184.1% + 1.2% -185.3% ఐ.డి.ఎ. 01-04-2022 నుండి వస్తుంది.

2) దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాల పిలుపు మేరకు మార్చి 28, 29 తేదీలలో కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సమ్మె జరిగింది. కొన్ని రాష్ట్రాలలో సమ్మె సంపూర్ణముగా జరిగినది. దీనికి సంఘీభావంగా బి.ఎస్.ఎన్.ఎల్.లోని కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు. కానీ అన్ని జిల్లా కేంద్రాలలో నిరసన ప్రదర్శనలు జరిపారు. వారికి సర్కిల్ యూనియన్ విప్లవాభివందనములు తెలియజేస్తుంది.

3) ట్రాన్స్‌ఫర్ల విషయంలో సర్కిల్ ఆఫీసు ఒక కొత్త పంథాను తీసుకున్నది. ట్రాన్స్‌ఫర్ అప్లికేషనులు, విత్ అవుట్ సబ్ స్టిట్యూట్ అని బి.ఎ. అధికారులు వ్రాసి పంపితేనే వాటికి ఆర్డర్లు ఇస్తామంటున్నారు. మరి వి.ఆర్.ఎస్ -19 అయిన తేది నుండి ఇప్పటి వరకు అంటే ఫిబ్రవరి 2022 చివరి వరకు, ఏ విధంగానైనా అప్లికేషనులు వస్తే పరిష్కరించారు. ముఖ్యంగా మన సర్కిల్ అధికారులు వ్యవహరిస్తున్న తీరు బాధాకరము. దానికి సర్కిల్ యూనియన్ నిరసన తెలియజేస్తు ఉత్తరాన్ని గూడా వ్రాసింది. ట్రాన్స్‌ఫర్లు ఇవ్వటానికి పూర్వం అంటే 2018, 19లలో ఇచ్చిన విధంగా గైడ్‌లైన్స్ ఇవ్వాలని తెలియచేశాము. ముఖ్యంగా వారి పద్ధతి వల్ల ఆర్.ఎం., టి.టి., జె.ఇ. క్యాడర్లకు అన్యాయం జరుగుతున్నది. సర్కిల్ ఆఫీసు అధికారులు వాస్తవాన్ని మరిచారనిపిస్తుంది. డిపార్టుమెంట్‌లో గత 4,5 సం॥ల నుండి పరీక్షలు జరుగుటలేదు.

కారుణ్య నియామకాలపై బ్యాన్ యున్నది. మరి కొత్త వారు ఎచ్చట నుండి వస్తారో వారికే తెలియాలి. పై క్యాడర్‌లలో నున్న వారికి ఇవేమి అడ్డంకులు కావు, గుర్తించాలి. తొందరలో సర్కిల్ కార్యవర్గ సమావేశము నిర్వహించి, తదుపరి కార్యక్రమము నిర్ణయిద్దాం.

4) కా॥ గుప్తా గారి 100 వ జన్మదినోత్సవము దేశంలో అన్ని ప్రదేశాలలో ఘనంగా జరిపినారు. మరియు మన రాష్ట్రంలో అన్ని జిల్లా హెడ్ క్వార్టర్స్‌లలో ఘనంగా నిర్వహించారు. వారికి సర్కిల్ యూనియన్ పేరు పేరున ధన్యవాదములు తెలియజేస్తుంది. డిల్లీలో సి.టి.ఓ. డార్మెటరీలో చాలా ఘనంగా జరిగినవి. ముఖ్యంగా గుప్తాగారి కుటుంబ సభ్యులు, మునిమనమళ్ళు కూడా రావటం విశేశం. వారిని సి.హెచ్.క్యూ. సాధారంగా ఆహ్వానించి శాలువ మరియు బొకేలతో సత్కరించింది. అదే విధంగా మాజీ డైరెక్టర్ ఫైనాన్స్ శ్రీ ఎస్.డి. సక్సేనా గారు కూడా వచ్చి కా॥ గుప్తా గారి గూర్చి చాలా వివరాలు తెలియజేశారు. దేశంలోని 22 సర్కిళ్ళ కార్యదర్శులు కూడా కా॥ గుప్తా గారి జన్మదినోత్సవ కార్యక్రమములో పాల్గొన్నారు.

5) తేది. 08-04-2022 రోజున మ॥ 3.00 గంటలకు సర్కిల్ కార్యదర్శుల సమావేశము జరిగింది. దీనిలో ఆల్ ఇండియా కాన్ఫరెన్స్ నిర్వహణ గూర్చి కా॥ సి. సింగ్ జి.ఎస్. గారు అన్ని వివరాలు తెలియజేశారు. సెప్టెంబర్‌లోగా నిర్వహించాలనే ఆలోచనయున్నట్టు చెప్పారు. ఎ.ఐ.సి. నిర్వహించటానికి ఏ సర్కిల్ కూడా ముందుకు రావటం లేదని తన ఆవేదన వ్యక్తం చేశారు. కారణం, సర్కిల్‌ల ఆర్థిక పరిస్థితి మరియు వేలాది మంది కార్మికులు వస్తే నిర్వహించటము కష్టమని అందరు తెలిపారు. ఒక వేళ మన కాన్స్టిట్యూషన్ ప్రకారము అంటే 50 మంది సభ్యులుంటే ఒక డెలిగేటు రావాలి. అలా జరుగుతుందా అనేది అందరి ఆలోచన.చివరిగా మూడు సర్కిళ్ళు మాత్రము 500 వరకు డెలిగేట్స్ వస్తే ఆలోచిస్తామని చెప్పారు. వారు ఎవరంటే జార్కండ్, మహారాష్ట్ర, హర్యానా. కావున దీనిపై త్వరలో నిర్ణయము తీసుకుంటానని జి.ఎస్.గారు చెప్పారు. సర్కిల్లలో పెండింగ్ యున్న సమస్యలపై గూడ చర్చించారు. మన రాష్ట్రం నుండి కా॥ టి. దుర్గారావు ఎ.సి.ఎస్. గారు ఈ సమావేశాలకు వచ్చి ప్రసంగించారు.

6) 3వ వేజ్ రివిజన్‌పై ఏప్రిల్ చివరి వారంలో సమావేశము జరుగాల్సియున్నది. ఇంకా తేది నిర్ణయించలేదు. మేనేజ్‌మెంట్ వారు 5% ఫిట్‌మెంట్‌పై బి.ఎస్.ఎన్.ఎల్.లోని టాప్ మేనేజ్‌మెంట్‌తో మాట్లాడి చెప్పుతామన్నారు. కానీ ఇంత వరకు వారేమి సమాచారమివ్వలేదు.

7) టి.టి., జె.ఇ. పరీక్షలు పెట్టుటకు కార్పోరేటు ఆఫీసు తగిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పినా, దానిలో అంత పురోగతి కనిపించుట లేదు. కావున పరీక్షలు ఎప్పుడు జరుగుతావని చెప్పుట కష్టంగా యున్నది.

8) కారుణ్య నియామకాలపై 31-03-2022 వరకు వున్న బ్యాన్‌ను పొడిగిస్తు కార్పోరేట్ ఆఫీసు తేది. 07-03-2022 ఉత్తర్వులు ఇచ్చింది. ఇది చాలా విచారకర పరిణామము.

9) తేది. 21-03-2022న నిజామాబాద్ జిల్లా 7వ వార్షిక సమావేశము సయ్యద్ గెస్ట్ హౌజ్‌లో జరిగింది. దీనితో పాటు జిల్లా పెన్షనర్స్ వార్షిక సమావేశము కూడా జరిగింది. ఎన్.ఎఫ్.టి.ఇ. బి.ఎస్.ఎన్.ఎల్. సమావేశానికి కా॥ జి. కేశవరావు గారు అధ్యక్షత వహించారు. జిల్లాలోని అన్ని ప్రదేశాల నుండి సభ్యులు హాజరైనారు. కా॥ మస్తాన్ వల్లి జిల్లా కార్యదర్శి వార్షిక నివేదిక మరియు జమా - ఖర్చుల నివేదికను సభ ఆమోదానికి సమర్పించినారు. సభ వాటిని ఆమోదించినది. తెలంగాణ సర్కిల్‌లో వి.ఆర్.ఎస్. తరువాత ఇచ్చట రెండు బ్రాంచీలను ఏర్పాటు చేశారు. ఆ బ్రాంచి కార్యదర్శులు ముఖ్యంగా 3వ పే రివిజన్, మెడికల్ పాలసీస్‌ల గూర్చి ప్రశ్నలు వేశారు. ఈ సమావేశాలకు సర్కిల్ కార్యదర్శి, సర్కిల్ అధ్యక్షులు, సహాయక సర్కిల్ కార్యదర్శులు మరియు ఖమ్మం హైదరాబాద్, ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శులు కూడా హాజరై ప్రసంగించారు. ఈ సమావేశాలకు ముఖ్య అతిథిగా శ్రీ కె.వి.ఎన్. రావు పి.జి.ఎం. గారు వచ్చి సభను ఉద్దేశించి బి.ఎస్.ఎన్.ఎల్. పరిస్థితిని వివరించారు. సర్కిల్ కార్యదర్శి గారు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ 3వ వేజ్ రివిజన్, మెడికల్ పాలసీ, న్యూ ప్రమోషన్ పాలసీ, ఎల్.ఐ.సి.లపై వివరంగా తెలియజేశారు. కా॥ మస్తాన్‌వలి గారు మరియు వారి బృందము సమావేశాలకు వచ్చిన అతిథులనందరిని శాలువలతో సత్కరించినారు. చివరగా కా॥ కేశవరావు గారు జిల్లా అధ్యక్షులుగా, కా॥ మస్తాన్ వల్లి జిల్లా కార్యదర్శిగా, కా॥ ఎ. శ్యామ్ జె.ఇ. గారు కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. కా॥ మస్తాన్ వల్లి గారి వందన సమర్పణతో సమావేశము ముగిసింది. సమావేశము తరువాత పి.జి.ఎం. గారిని కలిసి ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల సమస్యల గూర్చి చర్చించడము జరిగింది.

10. తేది. 22-03-2022 న సర్కిల్ ఆఫీసు వారి జిల్లా కార్యవర్గ సమావేశము సర్కిల్ యూనియన్ ఆఫీసు ఆవరణలో కా॥ హనుమంతరావు గారి అధ్యక్షతన జరిగింది. కార్యవర్గ సభ్యులతో కలుపుకొని కా॥ సునీత సీనియర్ అకౌంటెంట్ గారు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైనారు. కా॥ గీత జిల్లా కార్యదర్శి గారు సభ్యుల సమస్యలతో పాటు ఆర్గనైజేషన్ పై వివరాలు తెలియచేశారు. ముఖ్యంగా 3వ వేజ్ రివిజన్, మెడికల్ పాలసీ, ట్రాన్స్‌ఫర్ పాలసీలపై సభ్యులు ప్రశ్నలు లేవనెత్తారు. సర్కిల్ కార్యదర్శి ఆ సమావేశానికి హాజరై సభ్యులకు సమాధానాలు ఇస్తు బి.ఎస్.ఎన్.ఎల్. యొక్క పరిస్థితి తెలియజేశారు. కా॥ గీత జిల్లా కార్యదర్శి గారి వందన సమర్పణతో సమావేశము ముగిసింది.

11. బి.ఎస్.ఎన్.ఎల్./ యం.టి.ఎన్.ఎల్. మెర్జర్ ప్రస్తుతానికి వాయిదా పడింది. కానీ సంవత్సరము క్రితము ఏర్పడ్డ బి.బి.ఎన్.ఎల్.ను బి.ఎస్.ఎన్.ఎల్.లో లో విలీనం చేయటానికి కొన్ని విధి విధానాలు విడుదల చేశారు. ఈ ప్రక్రియ తొందరగా పూర్తి చేయాలనే ఆలోచన ముందుకు వచ్చింది. దీనిపై గూడా మేనేజ్‌మెంట్ ఏ యూనియన్ / అసోసియేషన్ లతో మాట్లాడలేదు గుర్తించాలి.

12. ఎ.ఐ.సి.లోగా జిల్లా / సర్కిల్ కాన్ఫరెన్సులు (డ్యూ ఉంటే) నిర్వహించాలని ఆల్ ఇండియా యూనియన్ సూచించినది. కావున "కాన్ఫెరెన్సులు 'డ్యూ'' ఉన్నవారు నిర్ణీత సమయములో పూర్తి చేయాలని విజ్ఞప్తి.

ఉద్యమాభివందనములతో...

(ఎ.రాజమౌళి)
సర్కిల్ కార్యదర్శి,
తెలంగాణ సర్కిల్, హైదరాబాద్.